# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.

సంచిక : 38 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మే | గురువారం | 8-5-2025 | వెల : .రూ. 5.00

# పాక్ గడ్డ పై బాంబుల వర్షం

### 100 మందికి పైగా ఉగ్రవాదులు హతం



- 9 ఉగ్రస్థావరాలను వైమానిక దలం ధ్వంసం
- ఉగ్రస్థావరాలు లక్ష్యంగా దాడులు
- కనీసం వందకు పైగానే ఉగ్రవాదుల హతం
- వివరాలు వెల్లడించిన ఆర్మీ అధికారులు



భారత్ ఆపరేషన్ సింధూర్




న్యూఢిల్లీ, మే 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
భారత యుద్ధ విమానాలు మరోమారు గర్జించాయి. పాక్ భూభాగంలోని ఉగ్రమూకలు లక్ష్యంగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. అర్ధరాత్రి వేళ మన విమానాలు దాయాది ఆక్రమణలో ఉన్న ఆక్రమిత కాశ్మీర్ సహా పాక్‌లోని మొత్తం 9 ఉగ్రస్థావరాలను వైమానికదధలం ధ్వంసం

-మిగతా 2 లో






## ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

- పహల్గామ్‌కు భారత్ ప్రతీకార దాడి
- కేబినేట్ సమావేశంలో ప్రధాని మోడీ వివరణ

న్యూఢిల్లీ,మే 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ దాడి గురించి ప్రధాని మోడీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా

-మిగతా 2 లో

# ఆర్మీ వెంటే మనం




### సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ

- ఆపరేషన్ సింధూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం
- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్



హైదరాబాద్,మే 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
'ఆపరేషన్ సింధూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో

-మిగతా 2 లో



## మసూద్ ఆజార్‌కు దెబ్బ

### దాడిలో కుటుంబ సభ్యులు సహా పదిమంది మృతి

న్యూఢిల్లీ, మే 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్ర శిబిరాలపై బాంబుల వర్షం కురిపించింది. ముఖ్యంగా జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని వాటిని నేలమట్టం చేసింది. విజయవంతంగా జరిపిన ఈ 'ఆపరేషన్ సిందూర్ లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు

-మిగతా 2 లో



## అంతం కాదిది..ఆరంభం మాత్రమే

- అసలు సినిమా ముందుంది
- ఉగ్రస్థావరాలపై భారత బలగాలు చేసిన దాడి అద్భుతం
- ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, మే 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
అంతం కాదిది ఆరంభం అని భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమా అప్పుడే అయిపోలేదు..ఇంకా ఉంది' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా.. 'ఆపరేషన్ సింధూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిన విషయం

-మిగతా 2 లో



## హైదరాబాద్‌లో మాక్ డ్రిల్ విజయవంతం

- సైరన్ మోగడంతో పలుచోట్ల ప్రజల అప్రమత్తం
- అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన
- హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహణ

హైదరాబాద్,మే 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
పాకిస్తాన్ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. మొదట నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్ల

-మిగతా 2 లో

## దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాల మూసివేత

- ఈ నెల 10 వరకు విమాన రాకపోకలపై నిషేధం
- విమానాలను రద్దు చేసిన పలు విమాన సంస్థలు



న్యూఢిల్లీ మే 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
పహల్గాం ఉగ్రదాడికి భారత్ గట్టిగా ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పీఓకేలోని 9 ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులకు పాల్పడింది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత గగనతలంలో కొంత మేర కేంద్రం ఆంక్షలు విధించింది. దీంతో ఇప్పటికే అనేక విమాన సర్వీసులు రద్దయ్యాయి. బుధవారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాలను

-మిగతా 2 లో



## 26మంది మావోయిస్టుల హతం

- కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు

రాయపూర్, మే 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 26 మంది మావోయిస్టులు

-మిగతా 2 లో

## లంకా దహనంలాగా సైన్యం దాడులు

### ఆపరేషన్ సింధూర్‌పై రక్షణమంత్రి రాజ్‌నాథ్



న్యూఢిల్లీ, మే 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఆపరేషన్ సిందూర్‌ను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లంకాదహనంతో పోల్చారు. హనుమాన్ లంకా దహనం చేసినట్లే.. మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌కు

-మిగతా 2 లో

# పాక్ గడ్డ పై బాంబుల వర్షం

(మొదటి తరువాయి)

చేసింది. కేవలం అరగంటలోనే ఈ తొమ్మిది స్థావరాలు భస్మీపటలం అయ్యాయి. ఈ విశేషాలను కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ప్రత్యేకంగా విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసినట్లు- తెలిపారు. ఈసందర్భంగా కోట్లీలోని గుల్పూర్ టెర్రర్ క్యాంప్‌పై ఎలా దాడి చేశామనేది సోఫియా ఖురేషి వీడియో ప్రదర్శించారు. ఇక్కడే గతంలో 'పూంచ్' దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు శిక్షణ తీసుకున్నారంటూ పేర్కొన్నారు. అర్ధరాత్రి 1.05 నుంచి 1.30 గంటల వరకు ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. దాదాపు 25 నిమిషాల పాటు సాగింది. పహల్గాం మృతులకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్ నిర్వహించామని పేర్కొన్నారు. భావల్పూర్ టెర్రర్ క్యాంప్ అంతర్జాతీయ సరిహద్దుకు 30 కి.మీ. దూరంలోనే ఉంటుంది. లష్కరే తోయిబాకు చెందినదిగా గుర్తించాం. రాజౌరి – పూంచ్ ప్రాంతాల్లో ఇందులోని ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారు. ఇక్కడే 2023, 2024లో పూంచ్ దాడుల్లో కీలకంగా వ్యవహరించిన ఉగ్రవాదులు శిక్షణ పొందినట్లు మాకు సమాచారం ఉందని సోఫియా తెలిపారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ హస్తం ఉన్నట్లు- పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపించాయి. ఈ నేపథ్యంలోనే లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలపై భారత్ సైన్యం విరుచుకుపడింది. భారత్ జరిపిన దాడుల్లో దాదాపు 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయినట్లు- తెలుస్తోంది. అంతేకాకుండా పలువురు తీవ్రంగా కూడా గాయపడ్డారని సమాచారం. అయితే, భారత్ ప్రతికారంపై దేశ వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. న్యాయం జరిగిందంటూ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు.

# ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

(మొదటి తరువాయి)

'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మిట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధి కారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు- అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దభోల్ మాట్లాడారు.ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదదీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా జంటల్లో పురుషులను వేరు చేసి.. వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఉగ్రమూక టార్గెట్ చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పెళ్లైన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి ఉన్నారు. -టెర్రరిస్టులు వినయ్‌ను హత్య చేయగా.. అతడి మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న హిమాన్షి చిత్రం దేశం మొత్తాన్ని కుదిపేసింది. వినయ్ నేవీ అధికారి కూడా. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు. యోధులకు పెట్టే వీరతిలకం అనే అర్థం కూడా దీనిలో ఉంది.

# ఆర్మీ వెంటే మనం

(మొదటి తరువాయి)

రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు- ఆస్పత్రుల్లో బెడ్ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు- సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు- భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ- సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# 26మంది మావోయిస్టుల హతం

(మొదటి తరువాయి)



మృతి చెందారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఘటనా స్థలంలో కాల్పులు కొనసాగుతున్నాయి.మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌ను డీఆర్జీ, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఏఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీన్ని ఏడీజీ వివేకానంద సిన్హా పర్యవేక్షిస్తున్నారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ ఎప్పటికప్పుడు ఆపరేషన్‌పై ఆరా తీస్తున్నారు. మరోవైపు, ఏపీలోని అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల సరిహద్దుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ క్రమంలోనే రెండు ఏకే-47లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలంలో ఇరుపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.

## లంకా దహనంలాగా సైన్యం దాడులు

(మొదటి తరువాయి)

గట్టి సమాధానం ఇచ్చామని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాక్‌లోని ఉగ్రదాడుల శిబిరాలపై భారత్ బుధవారం వేకువ జామున దాడి చేసిన విషయం తెలిసిందే. ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 50 బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సైనికులు రాత్రి అద్భుత పరాక్రమం ప్రదర్శించారన్నారు. మన సైనికులు రాత్రి ఒక చరిత్ర సృష్టించారన్నారు. సాధారణ పౌరులకు ఎలాంటి సిబ్బంది లేకుండా దాడులు చేశారన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్తిసన్‌కు గట్టి సమాధానం ఇచ్చామన్నారు. ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి సత్తాచాటారన్నారు. పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేతమైన దాడి చేశారని.. సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. ధైర్య సాహసాలు ప్రదర్శించిన సైనికులకు అభినందనలు తెలిపారు. సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి రాజ్‌నాథ్ సింగ్ ధన్యవాదాలు చెప్పారు. పహల్గాంలో అమాయకులను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారని ఆరోపించారు. పహల్గాంలో అమాయక పౌరులను చంపిన వారినే మట్టు-బెట్టినట్లు- పేర్కొన్నారు. శత్రువుకు సరైన బుద్ధి చెబుతామన్నారు. దేశభద్రకు భంగం కలిగించే చర్యలను సహించమన్నారు. ఉగ్రవాద శిబిరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. లంకా దహనం చేసిన హనుమంతుడే మాకు ఆదర్శమని.. హనుమాన్ లంకా దహనం చేసినట్లే మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. భారత్ లక్ష్యం పాకిస్తాన్ కాదని.. ఉగ్రవాదులేనన్నారు.

# మసూద్ ఆజార్‌కు దెబ్బ

(మొదటి తరువాయి)

గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. జైషే ముఠాకు చెందిన ఓ స్థావరంపై జరిగిన దాడిలో 14 మంది మృతిచెందినట్లు సమాచారం. ఇందులో 10 మంది మసూద్ కుటుంబసభ్యులేనని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మసూద్ అజార్ సోదరి-ఆమె భర్త, మసూద్ మేనల్లుడు-అతడి భార్య, మేనకోడలు, ఐదుగురు చిన్నారులు మృతి చెందినట్లు- తెలుస్తోంది. ఈమేరకు జైషే వర్గాలను ఉటంకిస్తూ ఆ కథనాలు పేర్కొన్నాయి. వీరితో పాటు- అజార్ అత్యంత సన్నిహితులు నలుగురు మరణించినట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటనేదీ లేదు. భారత్ జరిపిన దాడుల్లో జైషే ప్రధాన కేంద్రం కూడా ఉంది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న బహవల్‌పూర్ లోని మర్కజ్ సుబాన్‌పై భారత సైన్యం దాడి చేసింది. దీన్ని జైషే మహ్మద్‌కు ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలకు ఇక్కడే పథక రచన చేశారు. మసూద్ తన ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటు-ంబసభ్యులు కూడా దీనిలోనే ఉంటు-న్నట్లు- సమాచారం. దాదాపు 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు- తెలుస్తోంది. బుధవారం తెల్లవారుజామున పాకిస్తాన్, పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు దాడులు నిర్వహించాయి. భారత సైన్యం జరిపిన దాడుల్లో తన కుటు-ంబానికి చెందిన 10 మంది సభ్యులు సహా మరో నలుగురు సహాయకులు మరణించారని జైష్-ఎ-మొహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ చెప్పారని బీబీసీ ఉర్దూ కథనాలు ప్రచురించింది. ఇక, పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని జైష్, లష్కరే-తొయిబా, హిజ్బుల్ ముజాహిదీన్‌లతో సంబంధం ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై బుధవారం తెల్లవారుజామున 1.05 గంటలకు భారత్ దాడి చేసింది.

# అంతం కాదిది..ఆరంభం మాత్రమే

(మొదటి తరువాయి)

తెలిసిందే. ఈనేపథ్యంలో భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్ర స్థావరాలపై దాడిని ఉద్దేశిస్తూ..మాజీ చీఫ్‌ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ శంకర్ రాయ్ చౌదరి కూడా స్పందించారు. ఉగ్రస్థావరాలపై భారత బలగాలు చేసిన దాడిని అద్భుతమైన ప్రణాళికతో కూడిన గొప్ప ఆపరేషన్‌గా ప్రశంసించారు. ఈ దాడులను భారత్ ఆపకూడదని.. కొనసాగించాలని సూచించారు. ఇది యుద్ధం లాంటి పరిస్థితి కాదని.. ఇప్పటికే ఇరుదేశాల మధ్య అప్రకటిత యుద్ధం కొనసాగుతోందని అన్నారు. దాడుల సమయంలో మాజీ ఆర్మీ చీఫ్‌ల నుంచి ఈతరహా స్పందన రావడం గమనార్హం. పాకిస్థాన్, పీఓకేలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారత్ పెద్దఎత్తున విరుచుకుపడింది. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్ర పన్నినట్లు- భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టి.. 'ఆపరేషన్ సిందూర్ ' విజయవంతంగా నిర్వహించినట్లు- సైన్యం ప్రకటించింది. ఈ మెరుపు దాడులకు సంబంధించిన వివరాలను కేంద్ర రక్షణ, విదేశాంగ శాఖ మీడియాకు వెల్లడించింది. భారత ప్రభుత్వం ప్రకటన అనంతరం ఇండియన్ ఆర్మీ స్పందించింది. 'న్యాయం జరిగింది' అని ఎక్స్‌లో పోస్టు చేసింది. తాజాగా ఈ విషయంపై కేంద్రం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ విలేకరులతో మాట్లాడారు.

# దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాల మూసివేత

(మొదటి తరువాయి)

తాత్కాలికంగా మూసివేశారు. శ్రీనగర్, లేహ్, అమృత్‌సర్, చండీగఢ్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో రాకపోకలు నిలిచి పోయాయి. ఈ నెల పదివారకు ఆయా విమానాశ్రయాల నుంచి రాకపోకలను నిషేధించారు. అలాగే విమాన సర్వీసులను రద్దుచేశారు. ఈ క్రమంలోనే ప్రముఖ విమానాయాన సంస్థ ఇండిగో కీలక ప్రకటన చేసింది. మే 10వ తేదీ వరకు 165కు పైగా విమానాలను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది. గగనతలంపై ఆంక్షల నేపథ్యంలో అమృత్‌సర్, బికనేర్, చండీగఢ్, ధర్మశాల, గ్వాలియర్, జమ్మూ, జోధ్‌పుర్, కిషన్‌గఢ్, లేహ్, రాజ్‌కోట్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల నుంచి మే 10వ తేదీ ఉదయం 5.30 గంటల వరకు 165కి పైగా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నామని ఇండిగో ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రయాణికులు ఎప్పటి కప్పుడు అప్‌డేట్‌లను చూసుకోవాలని తెలిపింది. ఆయా విమాన ప్రయాణికులు రీషెడ్యూల్ లేదా టికెట్ క్యాన్సిల్ చేసుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు- వెల్లడించింది. ఇందుకు ఎలాంటి అదనపు ఛార్జీలు లేవని, క్యాన్సిల్ చేసుకుంటే పూర్తి రీఫండ్ కూడా ఇస్తామని పేర్కొంది.ఎయిర్‌ఇండియా కూడా ఇదే విధమైన ప్రకటన చేసింది. మే 10వ తేదీ ఉదయం వరకు శ్రీనగర్, జమ్మూ, లేహ్, జోధ్‌పుర్, అమృత్‌సర్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్, చండీగఢ్ ఎయిర్‌పోర్టులకు తమ విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు- వెల్లడించింది. ప్రయాణికులకు వన్-టైమ్ రీషెడ్యూల్ ఛార్జీల మినహాయింపు కల్పించింది. లేదా పూర్తి రీఫండ్ ఇస్తామని తెలిపింది. స్పైస్‌జెట్, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్ విమానాలు కూడా రద్దయ్యాయి.

## హైదరాబాద్‌లో మాక్ డ్రిల్ విజయవంతం

(మొదటి తరువాయి)

వద్ద సైరన్లు మోగించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల మాక్‌డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహణ జరిగింది. నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. సివిల్ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, రక్షణశాఖ, అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డీఆర్ డీఓ, మౌలాలి ఎన్ఎఫ్‌సా÷ఖలో అధికారులు మాక్ డ్రిల్ జరగ్గా.. వైమానిక దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 12 సివిల్ డిఫెన్స్ సర్వీసెస్ అధికారులు అవగాహన కల్పించారు. దాదాపు అరగంట పాటు- ఈ కార్యక్రమం కొనసాగింది.

## 2025 మే 8, గురువారం తెలుగు పంచాంగం



మాసం - పక్షం
మాసం: వైశాఖమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
తిథి
ఏకాదశి: మే 7, ఉదయం 10:20 నుండి మే 8, మధ్యాహ్నం 12:29 వరకు
ద్వాదశి: మే 8, మధ్యాహ్నం 12:29 నుండి మే 9, మధ్యాహ్నం 2:56 వరకు
నక్షత్రం
ఉత్తర ఫల్గుణి: మే 7, సాయంత్రం 6:17 నుండి మే 8, రాత్రి 9:06 వరకు
హస్త: మే 8, రాత్రి 9:06 నుండి మే 10, అర్ధరాత్రి 12:09 వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:50
సూర్యాస్తమయం: సాయంత్రం 6:34
చంద్రోదయం -చంద్రాస్తమయం
చంద్రోదయం: మధ్యాహ్నం 2:22
చంద్రాస్తమయం: మే 9, తెల్లవారుజామున 3:33
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:13 - 5:00
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:47 - 12:38
అమృతకాలం: మధ్యాహ్నం 1:03 - 2:50
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 1:48 - 3:23
యమగండం: ఉదయం 5:50 - 7:26
దుర్ముహూర్తం: ఉదయం 10:05 - 10:56
వర్జ్యం: ఉదయం 6:34 - 8:22

## ఆపరేషన్ సింధూర్ విజయంతో బిజెపి ఆధ్వర్యంలో పలు ఆలయాల్లో పూజలు



**కరీంనగర్, మే 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెహల్గాం ఘటనకు ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై మెరుపు దాడులు చేసి దేశ సత్తా చాటిన ఇండియన్ ఆర్మీ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కరీంనగర్ అసెంబ్లీ పరిధిలో బిజెపి సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో ఆపరేషన్ విజయం కలగాలని మన దేశ సైనికులు క్షేమంగా ఉండాలని ప్రత్యేక, పూజలు ప్రార్థనలు నిర్వ హించడం జరిగింది గణేశ్ నగర్ 50 వ డివిజన్ బీజేపీ శ్రేణులు స్థానిక రామేశ్వరాలయం లో ప్రత్యేక పూజలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ కన్వీనర్ తనుకు సాయి కృష్ణ, దేవిశెట్టి నవీన్ కుమార్ , బొడ్ల శ్రీరాములు, కొలిపాక శ్రీనివాస్, కూర మహిపాల్ రెడ్డి, రవి యాదవ్, విక్రమ్ రెడ్డి తదితరుల పాల్గొన్నారు.

## ఉగ్రవాద సంస్థలను కూకటివేళ్లతో సహా పెకిలించివేయాలి

-తీవ్రవాద శిబిరాలపై భారత్ దాడికి మూకుమ్మడిగా మద్దతు పలకాలి
-సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి



**వనపర్తి,మే 07 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఉగ్రవాదులను కూకటి వేళ్లతో సహా తీసివేయాలని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం తీసుకున్న నిర్ణయానికి మనమందరం కట్టుబడి ఉండాలని, అమాయకులను కాల్చిచంపిన ఉగ్ర మూకలపై భారత సైన్యం చేపట్టిన చర్యలకు సెల్యూట్ అని ఈ దేశం మొత్తం మీ వెంట ఉంది పార్టీలకు అతీతంగా ఈ దేశమంతా మీ వెనక నడుస్తుంది భారతీయులందరం ఏకమై ఐక్యత చాటాల్సిన సందర్భం ఇదిఅని ఆపరేషన్ సింధూర్ తో ఉగ్రవాద మూకల నిర్మూలన కార్యక్రమం విజయవంతం కావాలని బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ భారత్ ప్రజలవిజయం

గోనూరు వెంకటయ్య



**వనపర్తి,మే 07 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తీవ్రవాద శిబిరాలు తుదముట్టించడం భారత్ పవర్ను పాకిస్థాన్ రుచి చూసిందని ఇది ప్రజల విజయమని గణేష్ వాకింగ్ గ్రూప్ అధ్యక్షులు గోనూరు వెంకటయ్య అన్నారు. అమాయకులను కాల్చిచంపిన ఉగ్ర మూకలపై భారత సైన్యం చేపట్టిన చర్యలకు వేల వేల వందనాలుఈ దేశం మొత్తం భారత్ ప్రభుత్వం వెంట ఉంది పార్టీలకు, ప్రాంతలకు మతాలు , కులాలకు అతీతంగా ఈ దేశ ప్రజల మంతా భారత్ ప్రభుత్వం వెనక నడుస్తుంది భారతీయులందరం ఏకమై ఐక్యత చాటాల్సిన సందర్భం ఇదిఆపరేషన్ సింధూర్ తో ఉగ్రవాద మూకల నిర్మూలన కార్యక్రమం విజయవంతం కావడం హర్షించదగ్గా విషయం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన గణేష్ వాకింగ్ గ్రూప్ సభ్యుల తో కలిసి ఆయన ఆనందంగా మిఠాయిలు తినిపించారు. 11ఉగ్రవాదుల శిభిరాల పై దాడి చేసి 100 పైగా ఉగ్రవాదులను హత మార్చిన భారత్ సైనికులకు సెల్యూట్అని వారు అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట కే కృష్ణమూర్తి, బాదం రాజశేఖర్, కూన శ్రీనివాసులు, వేణుగోపాల్, పుట్నాల శ్రీనివాసులు బాదం నరసింహ, కంది రమణ కే గురుమూర్తి, కూన వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన కార్యక్రమంలో పాల్గొన్న

శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారోజు కుమారస్వామి చారి!

**హైదరాబాద్,మే 7( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్, బడంగ్పేట్ ఎల్బీనగర్ లలో జరిగి నటువంటి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 332 వ ఆరాధన కార్యక్రమం ఘనంగా నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి పూజా హోమమం కార్యక్రమాలలో పెద్ద ఎత్తున విశ్వబ్రాహ్మణులు భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నా రోజు కుమారస్వామి చారి పాల్గొన్నారు ఈ సందర్భంగా నా రోజు కుమారస్వామి మాట్లాడుతూ స్వామివారి 332 వ శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధనలో పాల్గొనడం జీవితంలో చేసుకున్నటువంటి అతిపెద్ద పుణ్యంగా భావించారు బ్రహ్మంగారు జగద్గురువు మానవ రూపంలో ఉన్న దైవం కొన్ని వేల సంవత్సరాల కు ముందు జరగబోయేటటువంటి విపత్తులను ముందే పసిగట్టి చెప్పినటువంటి తత్వవేత్త కాలజ్ఞాని




బ్రహ్మంగారు అని కొనియాడారు. కాలజ్ఞానం ఒకే జాతి కి సంబంధించినది కాదు సమాజం మొత్తానికి ఆదర్శంగా విలువలను ఆధ్యాత్మికతను తెలుపుతూ భవిష్యత్ భూత కాలాలను గుర్తించి ముందే చెప్పినటువంటి జ్ఞాని మహా గురువు విశ్వ గురువు బ్రహ్మంగారు అని కొనియాడారు .బ్రహ్మంగారు విశ్వకర్మ జాతిలో జన్మించడం విశ్వకర్మలు చేసుకున్నటువంటి పుణ్యాము కాబట్టి ప్రతి సంవత్సరం ప్రతి వీధిలో ప్రతి గ్రామంలో విశ్వబ్రాహ్మణులందరూ కూడా బ్రహ్మంగారి ఆరాధన చేపట్టాలని తెలియజేశారు . ఆరాధన అంటే ఏమిటి? దీనికి ఉన్నటువంటి ప్రత్యేకత ఏమిటి బ్రహ్మంగారు బ్రతికుండగానే సజీవ సమాధి అయినటువంటి రోజు కాబట్టి విశ్వబ్రాహ్మణులే కాదు సనాతన ధార్మికులందరూ కూడా ఈరోజు బ్రహ్మంగారిని కొలిచేటటువంటి రోజుగా గుర్తించాలని. ప్రతి వీధి వీధినా ఈ యొక్క కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి బండి కట్ల వెంకటేశ్వర్లు, కోశాధికారి బండోజు రవి చారి మాతృ సంఘం అధ్యక్షులు మదన్మోహన్ రాళ్ల బండి విష్ణు మీర్పేట్ మాజీ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి నిర్వాహకులు దయానంద్ చారి ,శ్రీనివాసచారి, నరేష్ చారి ,విశ్వబ్రాహ్మణ సభ్యులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు



**యాచారం,మే 07( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు యాచారం మండల కేంద్రంలోని వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ ప్రొద్దుటూరు సురేందర్ గుప్త ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వాసవి మాతకు ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘ సభ్యులు ప్రొద్దుటూరి. రవీందర్ గుప్త, విషంశెట్టి సంతోష్ గుప్త, గుద్దేటి ప్రవీణ్ గుప్త, వీరబొమ్మల రాజగుప్త, ఆకుల అనంతం గుప్తా, విషయం శెట్టి, కొండ భరత్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణం

-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్...
-పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

**కరీంనగర్, మే 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పహల్గాం లో ఉగ్రవాదులు చేసిన దాడితో భారతీయుల రక్తం మరిగిందని , భారతీయ మహిళల నుదుట సింధూరాన్ని తొలగించిన ఉగ్రవాదులకు "ఆపరేషన్ సింధూర్ "తో ఇండియన్ ఆర్మీ దీటుగా బదులిచ్చిందని , ఉగ్రముకల పీచమని చేల భారత ఆర్మీ మెరుపు దాడులు చేయడాన్ని స్వాగతిస్తున్నామని , ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణమని , ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. " ఆపరేషన్ సింధూర్" పేరిట భారత్ ఆర్మీ చేపట్టిన మెరుపు దాడుల్లో విజయం సాధించిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున పట్టణంలోని మంచిర్యాల చౌరస్తాలో గల శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు , ప్రార్థనలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పహల్గామ్ దాడి జరిగిన 15 రోజుల



తర్వాత భారతదేశం ప్రతీకారం తీర్చుకుందన్నారు. అర్ధరాత్రి 1.28 భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ఆపరేషన్ పాకిస్తాన్ , 0 ఆక్రమిత జమ్మూ కాశ్మీర్లోని 9 ఉగ్రవాద స్థావరాల ధ్వంసమే జరిగిందని తెలిపారు. బవహవల్ పూర్ లోని మసూద్ అజర్ స్థావరం సహా 9 ఉగ్రవాదుల స్థావరాలపై భారత దళాలు క్షిపని దాడులు చేశాయని , ఈ దాడిలో లష్కరే తోయిబా, జై ఏ మహమ్మద్ , హిజ్ బుల్ ముజాహిద్దీన్ వంటి భారత వ్యతిరేక ఉగ్రవాద సంస్థల స్థావరాలన్నీ ధ్వంసం అయ్యాయని , 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. విజయవంతంగా సాగిన ఆపరేషన్ సింధ్ తో దేశ సత్తా ఏంటో ముష్కరులకు, పాకిస్తాన్ కు, ప్రపంచానికి తెలిసి వచ్చిందన్నారు. ఉగ్రవాదాన్ని రూపుమాపే విధంగా ఉగ్ర సంస్థల ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుని భారత సైనికులు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ముష్కరులకు , ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్ కు గుణపాఠం లాంటిదని తెలిపారు. మోడీ ప్రభుత్వం , త్రివిధ దళాలు తీసుకున్న చర్యతో యావత్ దేశం, ప్రపంచంలోని అనేక మెజార్టీ దేశాలు మద్దతుగా నిలిచాయని తెలిపారు. ఆపరేషన్ సింధ్ పరిపూర్ణంగా విజయం సాధిస్తుందన్నారు. దేశ సత్తా చాటి చెప్పిన త్రివిధ దళాలకు , ప్రధానమంత్రి మోదీ నాయకత్వానికి బిజెపి జిల్లా శాఖ పక్షాన సెల్యూట్ చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మీడియా కన్వీనర్ కటక లోకేష్, కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, బిజెపి నార్త్ జోన్ ప్రెసిడెంట్ పాదం శివరాజ్ ఈస్ట్ జోన్ ప్రెసిడెంట్ అవదుర్తి శ్రీనివాస్,చిట్టిబాబు, మాసం గణేష్, రాము బత్తిని మహేష్ గౌడ్, పైడి ప్రసాద్ , ఆవునూరు భరత్, కొలిపాక అరవింద్, గడ్డం సందీప్,నిఖిల్, మధు తదితరులు పాల్గొన్నారు..

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాతా జయంతి



**ఇబ్రహీంపట్నం,మే 07( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఇబ్రహీంపట్నం టౌన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీకటి మల్ల బాలరాజు గుప్తా ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వాసవి మాతా జయంతిని పురస్కరించుకొని అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించిన అనంతరం అష్టోత్తర పూజా , కలశపూజ వేదమంత్రోచ్చారణల మధ్య కుంకుమార్చన నిర్వహించారు . ఆర్యవైశ్య సంఘం నాయకులు , మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.
అన్నివేళలా మీతో పాటు ఉంటుంది
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.
మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# వైభవంగా వాసవీ జయంతి







**యాచారం,మే 07 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నందివనపర్తి గ్రామంలో గ్రామ అధ్యక్షులు కొండూరు రామనాథం గుప్తా ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు . ఈ వేడుకకు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు . ఆలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహానికి పంచామృతాభిషేకం చేశారు. మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాగణపతి పూజ, లలితా సహస్రనామ పారాయణం, నైవేద్యా లు, మహా మంగళహారతి చేశారు . అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు పూజా కార్యాక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తరించారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు విశేషంగా పాల్గొని తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో యాచారం మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కొండూరు శ్రీకంఠ గుప్త, ప్రొద్దుటూరు రవీందర్ గుప్త, మండల మాజీ ప్రధాన కార్యదర్శి ఇ.యాదయ్యగుప్త, కె .అంజయ్య గుప్త , చంద్రశేఖర్ గుప్త, మంచికంటి చంద్రశేఖర్ గుప్త , వివిధ గ్రామాల నుండి ఆర్యవైశ్య సంఘం మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి, కృప, కటక్షాలకు పాత్రులయ్యారు. అనంతరం భక్తు లకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు



**కరీంనగర్, మే 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ పట్టణంలో వాసవి మాత జయంతి పురస్కరించుకుని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్,వనితా క్లబ్,కపుల్స్ క్లబ్, ఏంజెల్ క్లబ్,వాగ్దేవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తుల నినాదాలతో ఆలయం సాంతం శోభాయమానంగా మారింది. ఉత్సవాల సందర్భంగా కుంకుమ పూజలు, అభిషేకాలు, మంగళహారతులు నిర్వహించగా, ఆలయ చైర్మన్ చిట్టిమల్ల శ్రీనివాస్ అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు. క్లబ్ ప్రతినిధులుగా జిల్లా జగదీష్, జిల్లా రజిత, వజ్రలక్ష్మి, రూపా శ్రీలు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక ఉత్సవానికి జంద్ హ్యాం మాధవి, మధుకర్, జైన అర్చన, గాయత్రి, తిరుపతి, కైలాస నవీన్, సుద్దాల రామ్, జైజై వెంకటేష్, మాడిశెటి గోపాల్, అకినపల్లి నాగరాజు తదితరులు అంతా మంత్రోచ్చారణలతో పాల్గొని భక్తులను ఆలయ విశేషాల గురించి వివరించారు. 500 మందికి పైగా భక్తులుఉత్సవాల్లో పాల్గొని వాసవి మాత ఆశీస్సులు పొందాలని ఆరాటం కనబరిచారు. ఆర్య వైశ్య సమాజానికి గర్వకారణంగా నిలిచిన ఈ జయంతి వేడుకలు, భక్తి శ్రద్ధలతో సిరిసంపదకు దారితీసేలా భక్తుల మనస్సులలో చిరస్థాయిగా నిలిచాయి.

## ఉత్తమ ప్రతిభతో మెరిసిన రామ్ చరణ్ రాజ్





**- తపస్ రంగారెడ్డి జిల్లా బృందం ఘన సన్మానం**

**మంచాల, మే 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా, మంచాల మండలానికి చెందిన రామ్ చరణ్ రాజ్ పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి మండలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో 3వ ర్యాంకును సాధించాడు. ఆయన తండ్రి కావలి శోభ రవీందర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా 13 సంవత్సరాలు సేవలందించి, తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తూ విద్యా ప్రాధాన్యతను చాటిచెప్పారు. తాజాగా విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో రామ్ చరణ్ రాజ్ లి559/600లి మార్కులు సాధించి తన కుటుంబానికి, గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఈ స్థాయి ప్రతిభ చూపడం ఉత్తేజకరమైన విషయమని విద్యావేత్తలు ప్రశంసించారు. ఈ సందర్భంగా తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేశ ఆధ్వర్యంలో బృందం చెన్నారెడ్డి గూడకు చేరుకుని రామ్ చరణ్ రాజ్‌ను ఘనంగా సన్మానించింది. తన విజయం విద్యా వ్యవస్థలో ప్రభుత్వ పాఠశాలల స్థాయిని పెంచడంలో ఒక చిహ్నంగా నిలుస్తుందని స్థానికులు భావించారు. సన్మాన కార్యక్రమంలో తపస్ మంచాల మండల అధ్యక్షుడు రావుల శివ కుమార్, మాడ్గుల మండల బాధ్యులు పోలమోని నగేష్, సంఘ బాధ్యులు రాము సార్, హరీష్, నరేంద్ర వర్ధన్ తదితరులు పాల్గొన్నారు. తన విజయానికి తన తల్లిదండ్రుల ప్రోత్సాహమే ప్రధాన కారణమని రామ్ చరణ్ రాజ్ తెలియజేశారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు అభ్యసించి సమాజానికి, దేశానికి సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ ప్రత్యేక గౌరవాన్ని అందుకుంటూ విద్యా రంగానికి తన విశిష్టమైన ప్రతిభను అంకితం చేయాలని నిర్ణయించుకున్న రామ్ చరణ్ రాజ్, జిల్లాలో పాఠశాల విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తున్నాడు.

## జూనియర్ కళాశాల భూ వివాదం త్వరగా పరిష్కరించాలి

**- గుర్రం కేశవులు**




**ఆమనగల్లు, మే 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్లు నాలుగు మండలాలకు ప్రధాన కేంద్రంగా కొనసాగుతున్నప్పటికీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల భూ సమస్య గత 25 ఏళ్లుగా పరిష్కారం లేకుండా నిలిచిపోయింది. ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపించి వచ్చే విద్యా సంవత్సరం నాటికి కళాశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం కేశవులు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవికు వినతి పత్రాన్ని సమర్పించారు. ఎంపీ మల్లురవి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా జరిగిన సమావేశంలో, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గత రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న భూవివాదాన్ని తదితర విద్యా సంస్థల అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నదని కేశవులు వివరించారు.వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాలిటెక్నిక్ తరగతులను ప్రారంభించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ,ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కారం చేయడం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భూసమస్య తీరిన వెంటనే, విద్యార్థులకు తగిన వసతులతో కళాశాలను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఆపరేషన్ సింధూర్ తో పాక్ కు గుణపాఠం చెప్పిన భారత్..

**-మోడీ ఏ చర్య చేపట్టినా 140 కోట్ల భారతీయులు అండగా నిలవాలి..**
**-భారత సైన్యం తలుచుకుంటే ప్రపంచ పటంలో పాక్ ఉండదు..**
**-ఆపరేషన్ విజయవంతం అయిన సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కి ధన్యవాదములు..**
**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..**




**షాద్ నగర్, మే 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాక్ లోని ప్రజాప్రతినిదులు ఉగ్రవాధులను ప్రోత్సహిస్తూ,తీవ్రవాదాన్ని పెంచుతున్నారని శ్రీవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. ఇటీవల కాశ్మీర్ ప్రాంతం పహాల్గం లో పాక్ ఉగ్రవాదులు విచక్షణారహితంగా చేసిన దాడిలో అమాయకులైన 26 మంది భారతీయ హిందువులు చనిపోయారని, మహిళల ముందు మగవారి బట్టలు విప్పి మతం అడిగి నుదుటన క్రూరంగా కాల్చి చంపి హిందూ మహిళల నుదుటి సిందూరం తుడిచారు ఈ చర్యను ప్రపంచం అంత ఖండించింది . పహల్గామ్ దాడి అత్యంత హేయమైనదని తెలిపారు. అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ దేశాలను పాక్ తప్పుదారి పట్టిస్తోందని, ఉగ్రవాదానికి పాకిస్థాన్ స్వర్గధామంగా మారిందని అన్నారు. ముంబై దాడుల తర్వాత ఇదే పెద్ద దాడి అని, జమ్మూకశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోవడమే ఉగ్రవాదుల పన్నాగమని చెప్పారు. పహల్గామ్ దాడికి దీటైనా చర్యగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారత సైన్యం పాక్ లోని ఉగ్రవాదుల 9 స్థావరాలపై దాడి చేసి, 80 మంది ఉగ్రవాదులను మట్టుపెట్టిందని అన్నారు. వీర వనితలు పుట్టిన నేల భారతదేశం అని, ఆపరేషన్ సింధూర్ లో తొలిసారి ఆర్మీ మహిళలు పాల్గొని త్రివిద దళాల సాక్షిగా మిస్సైళ్ల రూపంలో దూసుకెళ్లి ఉగ్రమూకలను మట్టుబెట్టారని అన్నారు. ఇప్పటికైనా భారత్ పై పాక్ తీవ్రవాద దాడులను ఆపాలని,లేదంటే భారత సైన్యం తలుచుకుంటే ప్రపంచ పటంలో పాక్ ఉండదని హెచ్చరించారు. అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి వర్యులు రాజ్ నాథ్ సింగ్ కి శ్రీవర్ధన్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.

**(నీలగిరి ఎక్స్‌ప్రెస్) న్యూస్ మే 7,ఎల్లారెడ్డిపేట ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా/// ఎల్లారెడ్డిపేట మండలంలోని ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాలలో దాన్యం తడిసినా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని బుధవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య తెలిపారు ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ అకాల వర్షాల వలన ఐకెపి కొనుగోలు కేంద్రాలలో వడ్లు కొంత తడిసిన మాట వాస్తవమేనని అయినప్పటికీ రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు వడ్లు మొలకెత్తిన సరే కొనుగోలుకేంద్రాల ద్వారా సేకరించి అవసరమనుకుంటే గోదాములలో నిలువ చేయడానికి ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం పూర్తిస్థాయిలో వారిని ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని దొమ్మాటి నర్సయ్య తెలిపారు

## వాసవి మాత జయంతి సందర్భంగా వైశ్య కుటుంబానికి ఆర్థిక సహాయం




**షాద్ నగర్, మే 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వాసవి మాత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్షురాలు గబ్బుల శ్రీలత శ్రీనివాస్ పెద్దతుప్రా గ్రామానికి చెందిన శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. 11000 రూపాయలు వారి తరపున అందించగా, ఆర్యవైశ్య మిత్రబృందం అదనంగా 10000 రూపాయలు సహాయం చేసింది. మొత్తం 21000 రూపాయలు ఆ కుటుంబానికి అందించడంతో, కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరగింది. ఈ సేవా కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మల్లిపెద్ది శ్రీనివాస్ గుప్తా,ఎం. సాని శ్రీనివాస్,పెద్ది రామ్మోహన్,దండు రామ్మోహన్,గార్లపాటి నవీన్,గుబ్బ రాఘవేందర్,వేముల బాలరాజ్,పోలశశి నందకిషోర్,కే. మాణిక్యం,పి. జగదీశ్వర్,పి. అశోక్,జి. త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు



**ఆమనగల్, మే 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు ఆమనగల్ పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సాంప్రదాయబద్ధంగా,భక్తి శోభతో నిర్వహించబడ్డాయి. వేదమంత్రాల తో ఆలయ ఆవరణ అంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో విరబొమ్మ రామ్ మోహన్,బి. నరసింహ,డాక్టర్ శ్రీనివాస్, బిక్కుమాండ్ల పాండయ్య,శ్రీ రామదూత పీఠాధిపతి శివానంద స్వామి,బొజ్జ నరసింహ,కండె హరిప్రసాద్, పాపి శెట్టి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ గౌరవ డాక్టరేట్కు చావా ఎంపిక


జేఎన్టీయూ గౌరవ డాక్టరేట్కు చావా సత్యనారాయణ ఎంపిక

**అమరావతి,మే 07 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
జేఎన్టీయూ అనంతపురం 14వ స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్ కోసం డాక్టర్ సత్యనారాయణ చావాను ఎంపిక చేశారు. లారస్ ల్యాబ్స్ ఫౌండర్ అండ్ సీఈఓగా ఉన్న డాక్టర్ సత్యనారాయణ చావాకు గౌరవ డాక్టరేట్ అందించాలని చాన్సలర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ఆదేశాలు జారీ చేశారు. స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఎం.ఆర్.మాధవ్ ఎమిరటర్స్ ప్రొఫెసర్, ఐఐటీ కాన్పూర్ ను ఎంపిక చేశారు. మే 17న స్నాతకోత్సవాన్ని నిర్వహించనున్నారు. గవర్నర్, వర్సిటీ ఛాన్సలర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ స్నాతకోత్సవానికి హాజరు కానున్నారు.

**- చావా విజయ ప్రస్థానం..**
లారస్ ల్యాబ్స్ కంపెనీ ఏర్పాటైన 18 ఏళ్లలో ఇప్పటి వరకు 150 కొత్త మందులు కనిపెట్టారు. 150 పేటెంట్లు దక్కాయి. రెస్పెక్ట్.. రివార్డు..రీటైయిన్ అనే మూడు స్తంభాలపై ల్యాబ్స్ నిర్మాణం జరిగింది. నాలుగో స్తంభం డాక్టర్ చావా సత్యనారాయణ. ర్యాన్బాక్సీలో యువ పరిశోధకుడిగా డాక్టర్ సత్యనారాయణ విజయ ప్రస్థానం మొదలైంది. మ్యాట్రిక్స్లో చేరిన 8 సంవత్సరాలకే ఆ కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్గా ఎదిగారు. లారస్ ల్యాబ్ స్థాపన (2005) (హైదరాబాద్) తో భారతీయ ఔషధ ఉత్పత్తుల రంగానికి పితామహులు, దిశాదర్శకులు అయ్యారు.

### భారత సైన్యం జరిపిన ఆపరేషన్ సింధూర్ చూసి గర్వపడుతున్న: సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

**న్యూస్ సంగారెడ్డి:మే 07 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకొని భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ ను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశంలో ఉగ్రవాదానికి స్థానం లేదని, ఉగ్రవాదం అంతం కావాల్సిందే అని ఆయన అన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరు భారత సైన్యానికి అండగా ఉండాలని అన్నారు.

## ఈటల రాజేందర్ ఇంటికి శ్రీ శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి



**కరీంనగర్, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శ్రీ శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ ఆహ్వానంపై ఆయన నివాసానికి విచ్చేశారు. సంప్రదాయబద్ధంగా కుటుంబ సభ్యులు సాదర స్వాగతం పలికారు. భక్తి శ్రద్ధలతో పాదపూజ నిర్వహించిన ఈటల రాజేందర్, జమున దంపతులు,స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆధ్యాత్మిక వాతావరణంతో,మంత్రోచ్చారణలు, వేదపారాయణం ఆలయాన్ని తలపించేలా మారింది. ఈ పూజా కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు,ఆధ్యాత్మికతను ఆస్వాదిస్తూ పాల్గొన్నారు. స్వామి ఆశీస్సులు అందుకున్న ప్రజలు,జీవితానికి మార్గదర్శనం లభించిందని భావించారు.

## నెమలికాల్వలో ఎరువుల దుకాణం ప్రారంభించిన. వాసుదేవ్

**మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) మే 07 వలిగొండ ( ప్రతినిధి)**
మండల పరిధిలోని నెమలి కాల్వ గ్రామంలో నాగర్జున జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ద్వారా ప్రోపరేటర్ అంబోజు అంజయ్య ఏర్పాటు చేసిన ఎరువుల దుకాణం ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా పారిశ్రామికవేత వంగాల వాసుదేవ్ గౌడ్ పాల్గొని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టుపక్కల పది గ్రామాల రైతులకు ఎరువుల దుకాణం అందుబాటులో ఉంటుందని అన్నారు రైతుల అవసరాలకు అనుగుణంగా అన్ని రకాల విత్తనాలను ఎరువులను మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మద్దెల సందీప్ గౌడ్ బిక్షపతి గౌడ్ రమేష్ రేగు శీను శ్రీనివాస్ బిజెపి నాయకులు కాశీనాథ్ ఎర్ర సోమిరెడ్డి చుట్టుపక్క గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.
**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.
చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## సజావుగా భూ భారతి రెవెన్యూ సదస్సులు

**-దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి,మే 07 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం (ఆర్.ఒ.ఆర్ యాక్టు)2025 లో భాగంగా గోపాలపేట మండలాన్ని పైలెట్ మండలంగా గుర్తించి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో రెవెన్యూ అధికారులు స్వయంగా గ్రామాల్లోకి వెళ్లి ప్రజల నుండి భూ ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం గోపాలపేట మండలంలోని పోల్కె పహాడ్, చాకలిపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. పోల్కె పహాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రజలు తమ సమస్యలు తీసుకొని రెవెన్యూ సదస్సుకు వచ్చిన వారికి నిర్ణిత



ప్రొఫార్మలో పూరించి ఇచ్చే విధంగా ఇద్దరు రెవెన్యూ సిబ్బందిని కూర్చోబెట్టారు. దరఖాస్తులోని సమస్యను అర్థం చేసుకొని పరిష్కరించే విధంగా గ్రామానికి చెందిన రెవెన్యూ రికార్డులు పాత ఆర్వోఆర్ రిజిస్టరు, పహాని రికార్డులు, చేసాల వంటి రికార్డులతో పాటు ప్రస్తుతం ఆన్లైన్ ఉన్న భూ రికార్డులను రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నో సంవత్సరాల నుండి అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు భూ భారతి రెవెన్యూ సదస్సు ద్వారా పరిష్కారం అవుతుందని రైతులు ఎంతో నమ్మకంతో సదస్సుకు వస్తున్నారు. సమస్య ఉన్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ రెవెన్యూ శాఖను సద్వినియోగం చేసుకునే విధంగా గ్రామాల్లో ప్రజలను అవగాహన కల్పించాలని సూచించారు. బుధవారం మండలంలోని పోల్కెపహాడ్ గ్రామంలో 44 దరఖాస్తులు, చాకలిపల్లి గ్రామం నుండి 29 వెరసి ఈ రోజు 73 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రాజు, డిటి తిలక్ రెడ్డి ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాల్లో సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం,మే 7(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో వాసవి కన్యకా పరమేశ్వరి మాత నూతనంగా నిర్మిస్తున్న ఆలయంలో జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ భక్తులందరికీ వాసవి మాత జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్యవైశ్య సమాజం ఔదార్యానికి, సమాజ సేవలో విశేషంగా నిలిచిన వాసవి మాత జీవితం అందరికీ ప్రేరణ అని ఆమె పేర్కొన్నారు.
కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం చైర్మన్ వేరేటి పల్లి శ్రీనివాస్ గుప్తా, అధ్యక్షులు పచ్చి పులుసు శ్రీరామచంద్రమూర్తి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి శీను నాయక్, అర్కల భూపాల్ రెడ్డి, మదారి రమేష్, సిద్దాల భారత్, సునీత బాలరాజ్, విజయలక్ష్మి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ వీర రాఘవరెడ్డి , ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఇరువెంటి సురేష్, కోశాధికారి వెంకటేశ్వర్లు, బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నల్ల శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు హాజరై జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## హస్తం వీడి కారెక్కిన పల్లె జంగయ్య గౌడ్

**మాజీ మంత్రి ఆధ్వర్యంలో... పల్లె జంగయ్య గౌడ్ చేరిక**



**మహేశ్వరం,మే 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. ఈ క్రమంలో, మాజీ కోఆప్షన్ సభ్యుడు పల్లె జంగయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) పార్టీలో చేరారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆమె సమక్షంలో జంగయ్య గౌడ్ టీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన అనంతరం, ఆయన పార్టీ సిద్ధాంతాలకు నిబద్ధంగా పనిచేస్తానని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, శీను నాయక్, అర్కల భూపాల్ రెడ్డి, దీప్లాల్ చౌహన్, విజయలక్ష్మి, లలిత జగన్ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, నర్సిరెడ్డి, మదారి రమేష్, వీర రాఘవరెడ్డి, సిద్దాల భారత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
గురువారం 08 మే 2025

# సామాన్యులకు సైతం సత్యాన్ని తెలుపునది బ్రహ్మంగారి కాలజ్ఞానం

**– వనపర్తి స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు కొండోజు గోపీనాథ్**





**వనపర్తి మే 7( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు జీవ సమాధి పొందిన రోజు సందర్భంగా వనపర్తి స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు కొండోజి గోపీనాథ్ నీలగిరి ఎక్స్ప్రెస్ తో మాట్లాడుతూ బ్రహ్మంగారి కాలజ్ఞానం వల్ల సామాన్యులకు సైతం సత్యం అంటే ఏమిటనేది అర్థమవుతుందని బ్రహ్మంగారి ఆరాధన విషయాలు బోధనల గురించి ఆయన వివరించారు.

**వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన**
సత్యాన్ని వెతుకుతూ పోయి దాని ఆధారంగా ఉండే బ్రహ్మం ఇదేనని తెలుసుకోగలిగితే మానవ జీవితానికి అంతకు మించిన పరమార్థం లేదు. సామాన్యులు కూడా సత్యాన్ని తెలుసుకోవచ్చు, బ్రహ్మజ్ఞానాన్ని పొందవచ్చు అని వివరించేవే బ్రహ్మంగారి తత్త్వాలు. కాలజ్ఞాని, దైవస్వరూపుడు అయిన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి చెప్పిన తత్త్వాలే బ్రహ్మం తత్త్వాలుగా లోకంలో ప్రచారంలోకి వచ్చాయి.
పదిహేడో శతాబ్దం మధ్యకాలం నుంచి బ్రహ్మంగారి కాలజ్ఞాన వచనాలు, గోవింద నామాలు, తత్త్వాలు, ద్విపదలు, పాటలు, కందార్ధ దరువులు, వచనాలు అన్నీ ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లాయి. అభ్యుదయ భావాలతో నిండి వినడానికి మధురంగా, జ్ఞానసుబోధకంగా ఉండడమే బ్రహ్మంగారి తత్త్వాల ప్రత్యేకత. ఆయన సృష్టించిన ఇతర సాహిత్యం నిండా తత్త్వోపదేశంతో పాటు, ఆనాటి భాషా సౌందర్యం, పడికట్టు పదాలు కనిపిస్తాయి. సామాజిక చైతన్యం కలిగిస్తూ అస్పృశ్యత, మద్యపానం తదితర సామాజిక రుగ్మతలను దుయ్యబడుతున్నట్లుగా కనిపిస్తాయి ఆయన తత్త్వాలు. మత సామరస్యం, శాంతి కామనల అవసరాన్ని తెలియ చెబుతూ ఉంటాయి. అలాగే బ్రహ్మంగారి సాహిత్యంలో సామాజిక పరంగా ఆర్థిక సమానత్వం లాంటి అంశాల ప్రస్తావన కూడా కనిపిస్తుంది.

**కాలజ్ఞాన తత్త్వాలు**
బ్రహ్మంగారు చెప్పిన కాలజ్ఞానంలో తత్త్వాలు ఒక విభాగం. ఇవి మౌఖిక “ సాహిత్యంగా ఆనోట ఆనోట బహుళ ప్రచారంలో ఉన్నాయి. తత్త్వం అంటే పరమాత్మ అని, స్వభావం అని అర్థాలున్నాయి. పరమాత్మను గురించిన అనేకానేక అంశాలను గురించి గేయరూపంలో చెప్పినవే బ్రహ్మంగారి తత్త్వాలు. గేయరూపంలోనే కాకుండా పద్యపూర్వకంగా అనేక ఛందస్సుల్లో కూడా కాలజ్ఞాన తత్త్వరచన కనిపిస్తుంది. ‘పోతులూరి వీరబ్రహ్మముగారి కాలజ్ఞాన తత్త్వములు’ సంకలనంలో బ్రహ్మంగారి తత్త్వాలతో పాటు, ఆయన శిష్యులైన సిద్ధయ్య లాంటివారి తత్త్వాలు కూడా కనిపిస్తాయి. కేవలం బ్రహ్మంగారి తత్త్వాలన్నీ ఒక వరుసలో మాత్రం ఎక్కడా కనిపించవు. కాలజ్ఞాన గ్రంథంలో వచనం, ద్విపద, జీవైక్యబోధ, గోవింద వాక్యాలు, తత్త్వాలు ఉన్న విషయాన్ని ఎందరెందరో పరిశోధకులు వివరించారు.

**వీరగురుడు**
పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వేదాంతానికి పునాది సంస్కరణవాదం. కాలజ్ఞాన ప్రబోధం చేయడం వెనుక ఆయన లక్ష్యం ప్రజలను కర్తవ్యోన్ముఖులను చేయడమే. పదిహేడో శతాబ్దంలో జన్మించిన స్వామి బనగానపల్లె ప్రజలకు మహిమలు చూపి గురుఅవతారంగా కీర్తినందుకున్నారు. కలియుగంలో జరగబోయే ఎన్నో సంఘటనలు తెలిపారు. భక్తులను తరింపజేసే వీరనారాయణ మంత్రోపదేశం చేసి ‘వీరగురు ‘దయ్యారు. 1693లో జీవ సమాధిలోకి ప్రవేశించారు. బ్రహ్మంగారి మఠంగా ప్రసిద్ధి పొందిన ఆంధ్రప్రదేశ్ కడపజిల్లా కందిమల్లయ్య పల్లెలోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వాములవారి మఠంలో వైశాఖ శుద్ధ దశమినాడు ఆరాధనోత్సవం వైభవంగా జరుగుతుంది. ఏటా శ్రీవీరబ్రహ్మేంద్రస్వాములవారి 32 రోజుల దీక్షను ధరించిన భక్తులు ఆరాధన సమయంలో దీక్షావిరమణ చేస్తారు.

# ఆపరేషన్ సింధూర్ – పాకిస్తాన్ కి చావు దెబ్బ నయీం ఖాన్

**– మోడీ ఏ చర్య చేపట్టినా 140 కోట్ల భారతీయులు అండగా నిలవాలి.. నయీంఖాన్**
**– బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మహమ్మద్ నయీం ఖాన్.**



**హైదరాబాద్,మే 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాక్ లోని ప్రజాప్రతినిదులు ఉగ్రవాధులను ప్రోత్సహిస్తూ తీవ్రవాదాన్ని పెంచుతున్నారని మహమ్మద్ నయీం ఖాన్ మండిపడ్డారు. ఇటీవల కాశ్మీర్ ప్రాంతం పహాల్గం లో పాక్ ఉగ్రవాదులు విచక్షణారహితంగా చేసిన దాడిలో అమాయకులైన 26 మంది భారతీయ హిందువులు చనిపోయారని, మహిళల ముందు మగవారి బట్టలు విప్పి మతం అడిగి నుదుటన క్రూరంగా కాల్చి చంపి హిందూ మహిళల నుదుటి సిందూరం తుడిచారు ఈ చర్యను ప్రపంచం అంత ఖండించింది. పహల్గామ్ దాడి అత్యంత హేయమైనదని తెలిపారు. అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ దేశాలను పాక్ తప్పుదారి పట్టిస్తోందని, ఉగ్రవాదానికి పాకిస్థాన్ స్వర్గధామంగా మారిందని అన్నారు. ముంబై దాడుల తర్వాత ఇదే పెద్ద దాడి అని, జమ్మూకశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోవడమే ఉగ్రవాదుల పన్నాగమని చెప్పారు. పహల్గామ్ దాడికి దీటైనా చర్యగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారత సైన్యం పాక్ లోని ఉగ్రవాదుల 9 స్థావరాలపై దాడి చేసి, 100 మంది ఉగ్రవాదులను మట్టుపెట్టిందని అన్నారు. వీర వనితలు పుట్టిన నేల భారతదేశం అని ఆపరేషన్ సింధూర్ లో తొలిసారి ఆర్మీ మహిళలు పాల్గొని త్రివిద దళాల సాక్షిగా మిస్సైళ్ల రూపంలో దూసుకెళ్లి ఉగ్రమూకలను మట్టుబెట్టారని అన్నారు. ఇప్పటికైనా భారత్ పై పాక్ తీవ్రవాద దాడులను ఆపాలని,లేదంటే భారత సైన్యం తలుచుకుంటే ప్రపంచ పటంలో పాక్ ఉండదని హెచ్చరించారు. అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా భారత సైన్యానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నయీం ఖాన్ ధన్యవాదములు తెలిపారు.

# బాపు చూపిన అహింస మార్గమే కాంగ్రెస్ సిద్ధాంతం

**–పాకిస్తాన్ దాడి భారతదేశంపై చేసింది ఓ వర్గంపై కాదు**
**– బీఆర్ఎస్ తుడిచి పెట్టుకుపోయింది: కెఎల్ఆర్**



**హైదరాబాద్,మే 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో కిచ్చెన్న గాంధీజీ చూపిన అహింస మార్గమే కాంగ్రెస్ సిద్ధాంతం అని సికింద్రాబాద్ జిల్లా పరిశీలకులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం ఎల్లారెడ్డిగూడ (అమీర్ పేట దగ్గర) లో పీజేర్ కమ్యూనిటీ హాల్ లో జరిగింది.
డీసీసీ అధ్యక్షుడు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అబ్జర్వర్ లక్ష్మారెడ్డి, సిద్దేశ్వర్, నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి అజహారుద్దీన్ సహా ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన జోడో యాత్రతో అన్ని వర్గాలను కలుపుకుంటూ పోయామని గుర్తు చేశారు. బీజేపీ మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టి విభజన రాజకీయాలు చేస్తుందని దుయ్యబట్టారు. బడుగు బలహీన వర్గాలు, మహిళలు రాజ్యాంగ పదవులుఅనుభవిస్తున్నారంటే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పుణ్యమని కిచ్చెన్న తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్రంలో తుడిచి పెట్టుకుపోయిందని అన్నారు. పాకిస్తాన్ దాడి ఓ వర్గంపై కాదు – భారతదేశంపై జరిగిందన్నారు కేఎల్ఆర్. పహల్గాంలో అసువులు బాసిన టూరిస్టుల ఆత్మకు శాంతి చేకూరాలని కాసేపు మౌనం పాటించారు కాంగ్రెస్ నేతలు. ఈకార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్పఆలయానికి సహకరిస్తున్న కాగితాల శ్రీనివాస్ దంపతులను ఆశీర్వదించిన గురు స్వామి



**వనపర్తి,మే 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
వనపర్తి పట్టణము రాజనగరం రోడ్డు సమీపంలో ఉన్న అయ్యప్ప స్వామి గుడి అభివృద్ధిలో భాగంగా భక్తులు స్వచ్ఛందంగా విరాళాలు ఇస్తున్నారని వారికి అయ్యప్ప కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉంటాయని గురుస్వామి అన్నారు. బుధవారం అయ్యప్ప ఆలయా నిర్మాణం, అభివృద్ధి కొరకు కాగితాల శ్రీనివాసులువారి యొక్క ధర్మపత్ని కాగితాల రమాదేవిలు 25000 రూపాయలు ఇవ్వడం జరిగిందని వారికి వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని వనపర్తి ఆలయ కమిటీ బృందం వారు ఈ సందర్భంగా శ్రీనివాస్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించినట్లు తెలిపారు.

## కల్వకుర్తి లో నూతన కోర్టు భవనం నిర్మించాలి

**–బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి**



**కల్వకుర్తి, మే 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలో నూతన కోర్టు భవనం ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కోర్టు ప్రాంగణంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 1938 లో నిర్మించిన భవనం అని అన్నారు.అప్పటి నుంచి ఇప్పటి వరకు అదే భవనంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.వర్షాకాలం వచ్చిందంటే చాలు భవనం ఎప్పుడు కూలిపోతుందో తెలియని దుస్థితి నెలకొందని అన్నారు. రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కాకముందు కొడంగల్ ఎమ్మెల్యే గా వ్యవహరించిన సందర్భంలో కోర్టు ను సందర్శించారని నరేందర్ రెడ్డి గుర్తు చేశారు.ప్రస్తుత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి నూతన భవనాన్ని నిర్మించాలని కోరుతామని తెలిపారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనలో పాల్గొన్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం,మే 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందనం చెరువు సమీపంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించబడిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం వద్ద నేడు స్వామివారి 332వ ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. స్వామివారి దర్శనంతో పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం వీర బ్రహ్మంగారి కమిటీ చైర్మన్ పసునూరి బిక్షపతి చారి. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి , శీను నాయక్, భూపాల్ రెడ్డి, డిప్లాల్ చౌహాన్ సిద్దాల భారత్, వీర రాఘవరెడ్డి , విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు రాగి ఫణి అశోక్ చారి, రాపల్లి కృష్ణమాచారి, ఫిరంగి స్వర్ణ చారి, ఈశ్వరోజు వేణు చారి వల్లోజు బ్రహ్మచారి, దయానంద చారి తదితరులు పాల్గొన్నారు.

# పహాల్గాంలో జరిగిన ఉగ్రవాద చర్యకు భారత్ ప్రతీకార చర్య

**-భారత్ తో పెట్టుకుంటే" పాకిస్థాన్ నేల మట్టం అవుతుంది**
**- బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం సీనియర్ నాయకులు షాహబుద్దిన్ ఖాన్**



**మహేశ్వరం,మే 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇటీవల జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గంలో పర్యాటకుల పై విచక్షణ రహితంగా కాల్పులు జరిపిన ఉగ్రవాదులను భారత్ సైన్యం రాత్రి ఉగ్రవాద స్థావరాలపై మెరుపు దాడులు జరిపారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో మరియు పాకిస్థాన్ లో మొత్తం 9 చోట్ల భారత వైమానిక దళం ఉగ్రవాదుల స్థావరాలను నెల మట్టం చేశారు. ఇది నయా భారత్ అని భారత్ తో పెట్టుకుంటే ప్రతీకార చర్యలు తప్పవని భారత సైన్యం నిరూపించింది. పాకిస్థాన్ ఉగ్రవాదులను ప్రోత్సహిస్తూ వారికి ఆశ్రయం ఇస్తూ సహకరిస్తుంటే భారత్ చూస్తూ ఊరుకోదని నిరూపించింది సిందూర పేరుతో భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై రాత్రి మెరుపు దాడులు చేయడం పట్ల యావత్తూ భారత్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం సీనియర్ నాయకులు షాహబుద్దిన్ ఖాన్ కేంద్ర ప్రభుత్వానికి మరియు ప్రధాని నరేంద్రమోదికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జై భారత్ జై హింద్ జై బోలో భారత్ మాతా

**-ఇండియన్ ఆర్మీ కి మద్దతుగా ఫిల్మ్ నగర్ లో భారీ ర్యాలీ...**
**-పాల్గొన్న మామిడి లక్ష్మీ నర్సింగ్ రావు, కాటూరి రమేష్ .....**



**ఫిల్మ్ నగర్, మే 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఫిల్మ్ నగర్ లో జరిగిన భారీ ర్యాలీ నిర్వహించి ఇండియన్ ఆర్మీ కి మద్దతుగా 140 కోట్ల జనాభా దేశ భద్రత కోసం పోరాడుతున్న సైనికులకు మద్దతుగా మేము ఉన్నామని జమ్మూ కాశ్మీర్ పుల్వామా లో జరిగిన ఉగ్రవాద దాడుల నేపథ్యంలో మన భారత దేశం సైనికులు 25 మంది హతమైన విషయం తెలిసిందే ఈరోజు పాకిస్థాన్ కు వ్యతిరేకంగా భారత దేశం మొత్తం గల్లీ నుంచి డిల్లీ వరకు మేము మద్దతుగా తెలియజేయడానికి ఇంత పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించిన మా ఖైరతాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు మాజీ మంత్రి దానం నాగేందర్ అధ్వర్యంలో జుబ్లి హిల్స్ డివిజన్ మాజీ కార్పొరేటర్, ఫిల్మ్ నగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి లక్ష్మీ నర్సింగ్ రావు, మరియు 18 బస్తీల లీడర్స్ మహిళా సంఘాలు యువజన కాంగ్రెస్ నాయకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. జుబ్లి హిల్స్ డివిజన్ సీనియర్ నాయకులు కాటూరి రమేష్, ఆకుల రాజు, మహ్మద్ అబ్దుల్ ఘనీ, నాగార్జున్, నాగేష్, సాగర్, ఎల్లయ్య, గద్దల ప్రభాకర్, ధనమ్మ, మంగమ్మ, పద్మ, మల్లేశ్వరి, సరస్వతి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి పట్టణంలో స్పెషల్ డ్రైవ్






**కల్వకుర్తి, మే 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు కల్వకుర్తి డిఎస్పి గారి ఆధ్వర్యంలో కల్వకుర్తి సిఐ నాగార్జున మరియు కల్వకుర్తి సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అందరు ఎస్సైలు మరియు వారి సిబ్బంది 50 మంది తో కలిసి కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా నందు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాహనాల తనిఖీ చేశారు ఇట్టి వాహనాలు ట్రాఫిక్ రూల్స్ కి విరుద్ధంగా నడుపుతున్న వారి వాహనాలను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు అదే విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు లు కూడా నిర్వహించడం జరిగినది ఈ తనిఖీల్లో భాగంగా ఈరోజు 73 వాహనాలను అదుపులోకి తీసుకొని 8 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేశామని మరియు వీరందరినీ కల్వకుర్తి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తామని అని కల్వకుర్తి ఎస్సై మాధవ రెడ్డి తెలిపారు.

# చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

**-రాష్ట్ర టియుఎఫ్ఐడిసి చల్లా నరసింహారెడ్డి**
**-చేవెళ్ళ మండలంలో అట్లాస ఫంక్షన్ హాల్ లో చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం**





**చేవెళ్ల,మే 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ అధ్యక్షతన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అబ్జర్వర్ & ఇన్చార్జిగా రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి , సంతోష్ కుమార్ , దార సింగ్ రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు & రాష్ట్ర టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి మరియు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ చేవెళ్ళ నియోజకవర్గం కో ఆర్డినేటర్ గుత్తా అమిత్ రెడ్డి పాల్గొని చేవెళ్ళ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ వారి సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలకు సీనియర్ నాయకులకు దిశ నిర్దేశం చేశారు... మరియు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవం కోసం కృషి చేయాలన్నారు.. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పతకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలి అని కోరారు.. ఇందిరమ్మ కమిటీ లలో జరిగిన లోపాలను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ప్రతి గ్రామాలలో నిర్వహించాలి అని కోరారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్య నారాయణ రెడ్డి , సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి , టీపిసిసి వైస్ ప్రెసిడెంట్ జనార్దన్ రెడ్డి, బలవంత రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, చేవెళ్ళ వైస్ ప్రెసిడెంట్ ఆగి రెడ్డి, చేవెళ్ళ పిఎసిఎస్ చైర్మన్ డీవీఆర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పెంటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ళ నియోజక వర్గం అన్ని మండల పార్టీ అధ్యక్షులు మానయ్య, జనార్దన్ రెడ్డి , వెంకటయ్య, చంద్రశేఖర్, వీరేందర్ రెడ్డి, మైనారిటీ కన్వీనర్ అశ్వక్ , చేవెళ్ళ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా ప్రెసిడెంట్స్, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ అధ్యక్షులు , మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ఎన్ఎస్ యుఐ మరియు ఇతర అనుబంధ అధ్యక్షులు, మైనారిటీ విభాగాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, మాజీ ప్రజా ప్రతినిధులు ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు.

# ఆపరేషన్ సింధూర్ తో పాక్ కు గుణపాఠం చెప్పిన భారత్..

**-మోడీ ఏ చర్య చేపట్టినా 140 కోట్ల భారతీయులు అండగా నిలవాలి.. సాయి కృష్ణారెడ్డి**
**- బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం మండల్ సీనియర్ నాయకులు సాయి కృష్ణారెడ్డి.**



**మహేశ్వరం,మే 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పాక్ లోని ప్రజాప్రతినిదులు ఉగ్రవాధులను ప్రోత్సహిస్తూ తీవ్రవాదాన్ని పెంచుతున్నారని సాయి కృష్ణారెడ్డి మండిపడ్డారు. ఇటీవల కాశ్మీర్ ప్రాంతం పహాల్గం లో పాక్ ఉగ్రవాదులు విచక్షణారహితంగా చేసిన దాడిలో అమాయకులైన 26 మంది భారతీయ హిందువులు చనిపోయారని, మహిళల ముందు మగవారి బట్టలు విప్పి మతం అడిగి నుదుటన క్రూరంగా కాల్చి చంపి హిందూ మహిళల నుదుటి సిందూరం తుడిచారు ఈ చర్యను ప్రపంచం అంత ఖండించింది. పహల్గామ్ దాడి అత్యంత హేయమైనదని తెలిపారు. అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ దేశాలను పాక్ తప్పుదారి పట్టిస్తోందని, ఉగ్రవాదానికి పాకిస్థాన్ స్వర్గధామంగా మారిందని అన్నారు. ముంబై దాడుల తర్వాత ఇదే పెద్ద దాడి అని, జమ్మూకశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోవడమే ఉగ్రవాదుల పన్నాగమని చెప్పారు. పహల్గామ్ దాడికి దీటైనా చర్యగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారత సైన్యం పాక్ లోని ఉగ్రవాదుల 9 స్థావరాలపై దాడి చేసి, 100 మంది ఉగ్రవాదులను మట్టుపెట్టిందని అన్నారు. వీర వనితలు పుట్టిన నేల భారతదేశం అని ఆపరేషన్ సింధూర్ లో తొలిసారి ఆర్మీ మహిళలు పాల్గొని త్రివిద దళాల సాక్షిగా మిస్సైల్ల రూపంలో దూసుకెళ్లి ఉగ్రమూకలను మట్టుబెట్టారని అన్నారు. ఇప్పటికైనా భారత్ పై పాక్ తీవ్రవాద దాడులను ఆపాలని,లేదంటే భారత సైన్యం తలుచుకుంటే ప్రపంచ పటంలో పాక్ ఉండదని హెచ్చరించారు. అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయి కృష్ణారెడ్డి ధన్యవాదములు తెలిపారు.

# విహెచ్ ఆధ్వర్యంలో ఘనంగా దామోదరం సంజీవయ్య వర్ధంతి కార్యక్రమం...




**-పాల్గొన్న మంత్రి పొన్నం, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్...**

**హైదరాబాద్,మే 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మాజీ ఎంపీ మాజీ పీసీసీ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.హనుమంతరావు ఆధ్వర్యంలో 53 దామోదరం సంజీవయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య వర్ధంతి సందర్భంగా ఎల్బి స్టేడియం ముందు దామోదరం సంజీవయ్య విగ్రహానికి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత విహెచ్ ,బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అనంతరం దామోదరం సంజీవయ్య ఘాట్ వద్ద నివాళులు అర్పించారు.. వి హనుమంతరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఉండి ఉండడానికి సొంత ఇల్లు కూడా లేదని యువతకు ఆదర్శమని మహానీయుడని ఆయనని కొనియాడాడు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ చాంపియన్ ఆనాడే ఒక నిరుపేద దళితడిని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షుడిని చేసింది.కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల నాయకుడిగా దామోదరం సంజీవయ్య మా అందరికీ ఆదర్శం వారి పేరు ను కర్నూలు జిల్లాకి పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి లేఖ రాస్తాం తెలంగాణ ముఖ్యమంత్రి ద్వారా కూడా లేఖ రాసి దామోదరం సంజీవయ్య పేరు పెట్టేలా చర్యలు తీసుకుంటా వారు ఉమ్మడి రాష్ట్రంలో కర్నూలు జిల్లా కు సంబంధించిన వారైనా వారు చూపిన సామాజిక మార్గదర్శకత్వాన్ని ముందుకు తీసుకుపోతున్నాం.. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ కైలాష్ లక్ పతి గౌడ్ , గరుగంటి రమేష్ నాగభూషణం. శంభుల శ్రీకాంత్ గౌడ్ ఆది అవినాష్ ఎస్సీ సెల్ రమేష్ మహేష్ రాజ్ కేశవ్ మురళీకృష్ణ ధనరాజ్ యాదవ్ శ్రీకాంత్ వికాస్ డల్లు శివ లక్ష్మణ్ శ్రీకాంత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# బిజినెస్

## భారత్-పాక్ మధ్య ఉద్రికత్తలు.. మార్కెట్‌లో భారీగా పెరిగిన బంగారం ధర..!

## రూ 6 లక్షల కోట్లు ఆవిరి

**-భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో**
**-155 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్**




**ముంబై మే 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మదుపరులు బ్యాంకింగ్, ఆయిల్ సహా పలు రంగ షేర్లలో లాభాల స్వీకరణకు దిగారు. దాంతో ప్రామాణిక సూచీలు మంగళవారం నష్టాల్లో పయనించాయి. సెన్సెక్స్ ఒక దశలో 315 పాయింట్లు క్షీణించినప్పటికీ, మళ్లీ కాస్త తేరుకుంది. చివరికి 155.77 పాయింట్ల నష్టంతో 80,641.07 వద్ద ముగిసింది. నిఫ్టీ 81.55 పాయింట్లు కోల్పో యి 24,379.60 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 16 నష్టపోయాయి. ఎటర్నల్ స్టాక్ 3.08 శాతం నష్టంతో సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. టాటా మోటార్స్, ఎస్‌బీఐ రెండు శాతానికి పైగా తగ్గాయి. బుధవారం నాడు అమెరికా ఫెడ్ రిజర్వ్ ప్రామాణిక వడ్డీ రేట్లపై నిర్ణయాన్ని ప్రకటించనుండటంతోపాటు యూఎస్-చైనా మధ్య వాణిజ్య చర్చల నేపథ్యంలో ట్రేడర్లు వేచి చూసే ధోరణిలో ఉన్నారని, దాంతో ప్రధాన సూచీలు పరిమిత శ్రేణిలో కదలాడాయని మార్కెట్ విశ్లేషకులు పేర్కొన్నారు. ఈక్విటీ మదుపరుల సంపదగా పరిగణించే బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ దాదాపు రూ.6 లక్షల కోట్లు తగ్గి రూ.421.31 లక్షల కోట్లకు (4.98 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది.
-గత వారం ఐపీఓకు వచ్చిన విద్యుత్ ద్విచక్ర వాహనాల తయారీ కంపెనీ ఏథర్ ఎనర్జీ తన షేర్లను మంగళవారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు చేసింది. ఐపీఓ ధర రూ.321తో పోలిస్తే, బీఎసఈలో తొలి రోజు ట్రేడింగ్ పూర్తయ్యే సరికి కంపెనీ షేరు 5.76 శాతం క్షీణించి రూ.302.50 వద్దకు జారుకుంది.
-5 ఐపీఓలకు సెబీ ఆమోదం: వెరిటాస్ ఫైనాన్స్, లక్ష్మీ ఇండియా ఫైనాన్స్ సహా 5 కంపెనీల తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) ప్రతిపాదనలకు సెబీ ఆమోదం లభించింది. జాజు రష్మీ రీఫ్రాక్టరీస్, రిగాల్ రీసోర్సెస్, అజయ్ పోలీ కూడా ఈ జాబితాలో ఉన్నాయి.

**మే 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ బుధవారం బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా పెరిగాయి. పది గ్రాముల బంగారం రూ.1000 పెరిగి తులానికి రూ.1,00,750కి చేరింది. మంగళవారం వరకు ధర రూ.99,750 వద్ద కొనసాగింది. ఉద్రిక్తతల నేపథ్యంలో పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించి బంగారాన్ని పెద్ద మొత్తంలో కొనుగోలు చేయడంతో ధరలు పెరిగినట్లు మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై మిస్సైల్స్‌తో విరుచుకుపడింది. ప్రస్తుతం ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన నేపథ్యంలో బంగారం ధరలు పెరిగాయని చెబుతున్నారు. మరో వైపు 99.5 ప్యూరిటీ గోల్డ్ రూ.1050 పెరిగి తులానికి రూ.1,00,350కి చేరింది. బంగారం ధర మరోసారి ఆల్‌టైమ్ రికార్డు



స్థాయికి చేరువైంది. ఇంతకు ఏప్రిల్ 22న తులం బంగారం రూ.1,06,600 పలికిన విషయం తెలిసిందే. మరో వైపు అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర స్వల్పంగా తగ్గింది. ప్రపంచవ్యాప్తంగా స్పాట్ బంగారం బుధవారం 1.8శాతం తగ్గి ఔన్సుకు 3,369.65కి చేరింది. అమెరికా-చైనా మధ్య వాణిజ్య చర్చల అంచనాల నేపథ్యంలో కొంత ఉపశమనం కలుగగా.. బంగారం ధర స్వల్పంగా తగ్గింది. అయితే, ఇండో-పాక్ ఉద్రిక్తతలు ఉన్నా బంగారం డిమాండ్ భారత్‌లో భాగానే ఉన్నది. కొన్నిచోట్ల ఉద్రిక్తతలు తగ్గుతున్నా.. ఇండో-పాక్ సరిహద్దు, మధ్యపాచ్యం, ఉక్రెయిన్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో పెట్టుబడికి బంగారంపైనే ఆసక్తి చూపుతున్నారని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవ చింతన్ మెహతా తెలిపారు. మార్కెట్ యూఎస్ ఫెడరల్ రిజర్వ్ ప్రకటన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుందని కోటక్ సెక్యూరిటీస్‌లోని కమోడిటీ రీసెర్చ్ ఏవీపీ కయంత్ చైన్వాలా పేర్కొన్నారు. ఈ సారి యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పులు చేయబోదని ఆశిస్తున్నారు. అలాగే, పెట్టుబడిదారులను ఉద్దేశించి ఫెడ్ చైర్మన్ జెరోమ్ పావెల్ ప్రకటన చేయనుండగా.. ఆయన ఏం చెప్పబోతున్నారనే ఆసక్తి నెలకొంది.

## ఎంజీ విండ్‌సోర్ ప్రో ఈవీ మాడల్

### సింగిల్ చార్జింగ్‌తో 450 కిలోమీటర్లు

**న్యూఢిల్లీ, మే 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటర్..దేశీయ మార్కెట్లోకి మరో ఈవీ మాడల్‌ను తీసుకొచ్చింది. విండ్‌సోర్ ప్రో పేరుతో విడుదల చేసిన ఈ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 450 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. అదనపు ప్రీమియం ఫీచర్స్‌తో రూపొందించిన ఈ మాడల్ 52.9 కిలోవాట్ల లిథియం ఐరన్ ఫాస్ఫేట్ బ్యాటరీతో తయారైంది. లెవల్ 2తోపాటు అదనపు 12 ఫీచర్స్‌తో కలుపుకొని రూపొందించిన ఈ కారు క్రూజ్ కంట్రోల్, ట్రాఫిక్ జాం అసిస్ట్, ఎల్ఈడీ లైట్స్, ఫ్లష్ డోర్ హ్యాండిల్స్,



ఏరో-లాంజ్ సీట్లు, 15.6 ఇంచుల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లే వంటి ఫీచర్స్ ఉన్నాయి. ఈ కారు ధర రూ.20 లక్షలకు పైగా ఉంటుందని అంచనా.

## దేశ ప్రజలే భారతమాతకు రక్షణ కవచం

**- భారత బలగాలపై క్రికెటర్ సచిన్ ప్రశంసలు**

**మే 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పహల్గాం ఉగ్రదాడి కి ప్రతీకారంగా భారత్ బలగాలు బుధవారం తెల్లవారుజామున ఆపరేషన్ సింధూర్ నిర్వహించాయి. ఆ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్ లోని మొత్తం 9 ఉగ్రవాద స్థావరాలపై భారత బలగాలు దాడులు చేసి పదుల సంఖ్యలో ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. బలగాలు విజయవంతగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌పై భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ హర్షం వ్యక్తంచేశారు.ఈ మేరకు సచిన్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఐకమత్యంలో భయం ఉండదని, బలానికి ఎల్లలు లేవని, దేశ ప్రజలే భారత మాతకు రక్షణ కవచమని సచిన్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ ప్రపంచంలో ఉగ్రవాదానికి తావు లేదని, మనమంతా ఒక జట్టని అన్నారు. కాగా సచిన్



టెండూల్కర్ సందర్భం వచ్చిన ప్రతిసారి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మాట్లాడారు. 2008 నవంబర్ 26న జరిగిన ఉగ్రదాడిపై కూడా సచిన్ స్పందించారు. అప్పుడు ఆయన ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ ఒక పవర్‌ఫుల్ మెసేజ్ ఇచ్చారు. 'నా అభిప్రాయంలో ఇది దేశంపై జరిగిన దాడి. ఇది ప్రతి భారతీయుడి హృదయాన్ని దెబ్బతీసింది. ఇది కేవలం ముంబై ప్రజలపై దాడి కాదు.' అని వ్యాఖ్యానించారు. ఆ సమయంలో సచిన్ ఇంగ్లండ్‌పై సెంచరీ చేశారు. ఆ సెంచరీని ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు.

# స్పోర్ట్స్

## ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలోనే జడేజా..!



**మే 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ లో ఆల్ రౌండర్స్ జాబితాలో భారత స్టార్ స్పిన్నర్ రవీంద్ర జడేజా తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఏకంగా 400 రేటింగ్ పాయింట్స్‌తో టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. అయితే బంగ్లాదేశ్ క్రికెటర్ మెహిదీ హసన్ మిరాజ్ ఒక స్థానాన్ని మెరుగుపర్చుకుని రెండో స్థానానికి చేరుకున్నాడు.ఐసీసీ అఫీషియల్ వెబ్‌సైట్‌లో బుధవారం తాజా ర్యాంకింగ్స్‌ను పొందుపర్చారు. ఇటీవల జింబాబ్వేతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లో మిరాజ్ 116 పరుగులు రాబట్టడమేగాక, 15 వికెట్లు తీశాడు. దాంతో ఆల్‌రౌండర్స్ జాబితాలో అతను ఒక స్థానాన్ని మెరుగుపర్చుకున్నాడు. అంతేగాక రెండో టెస్టులో సెంచరీ ద్వారా మిరాజ్.. ఐసీసీ బ్యాటర్స్ జాబితాలో కూడా 8 స్థానాలు మెరుగుపర్చుకుని 55వ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లండ్ బ్యాటర్ జోయ్ రూట్ ఈసారి కూడా టాప్-20లో చోటు దక్కించుకోలేకపోయారు. అయితే జింబాబ్వే లెఫ్ట్ హ్యాండర్ సీన్ విలియమ్స్ రెండు స్థానాలు మెరుగుపర్చుకుని 19వ స్థానానికి చేరుకున్నాడు. అదే సమయంలో బంగ్లాదేశ్‌కు చెందిన షద్మాన్ ఇస్లామ్ ఏకంగా 17 స్థానాలు మెరుగుపర్చుకుని 60వ స్థానానికి దూసుకెళ్లాడు. మిరాజ్ టెస్టు బౌలర్స్ విభాగంలో కూడా రెండు స్థానాలు మెరుపర్చుకుని 24వ స్థానానికి వెళ్లాడు.

## ఎట్టకేలకు గెలిచిన చెన్నై.. కీలక మ్యాచ్‌లో కోల్‌కతా ఓటమి

**మే 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఓటమి పాలైంది. వరుస పరాజయాలతో సతమతమవుతున్న చెన్నై సూపర్ కింగ్స్ ఎట్టకేలకు ఒక విజయం సాధించింది. రెండు వికెట్ల తేడాతో కేకేఆర్‌పై గెలుపొందింది. నాలుగు పరాజయాల తర్వాత చెన్నైకు ఇది తొలి గెలుపు. 12 మ్యాచ్‌ల్లో ఇది మూడో విజయం. ఈ పరాజయంతో కోల్‌కతా ప్లే ఆఫ్స్ అవకాశాలను దాదాపు దూరం చేసుకుంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడ్డాయి .టాస్ గెలిచిన కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే బ్యాటింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడతూ కోల్‌కతా బ్యాటర్లు సమష్టిగా రాణించారు. కెప్టెన్ అజింక్య రహానే (48) మరోసారి కీలక ఇన్నింగ్స్



ఆడాడు. మనీష్ పాండే (36 నాటౌట్), ఆండ్రూ రస్సెల్ (38), సునీల్ నరైన్ (26) కూడా కీలక పరుగులు చేశారు. దీంతో కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 179 పరుగులు చేసింది. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్ మరోసారి సత్తా చాటాడు. ఏకంగా నాలుగు వికెట్లు పడగొట్టాడు. రవీంద్ర జడేజా, అన్షుల్ కాంబోజ్ ఒక్కో వికెట్ తీశారు.కోల్‌కతా నిర్దేశించిన 180 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నైకు మంచి ఆరంభం లభించలేదు. గత మ్యాచ్ హీరో ఆయుష్ మాత్రే రెండో బంతికే అవుటయ్యాడు. ఆ తర్వాత కాన్వే (0), అశ్విన్ (8), రవీంద్ర జడేజా (19) కూడా త్వరగానే అవుటయ్యారు. 60 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన చెన్నైను బ్రేవిస్ (52), శివమ్ దూబే (45) ఆదుకున్నారు. ఉర్విల్ పటేల్ (31) కూడా కీలక పరుగులు చేశాడు. చివర్లో ధోనీ (17) మరోసారి తన మార్క్ ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో చెన్నై 19.4 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.